మోహన్‌బాబుకు మోహిత్‌రెడ్డి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - క్యాంపస్: సినీనటుడు, మాజీ రాజ్యసభ సభ్యులు పద్మశ్రీ డాక్టర్ మంచు మోహన్‌బాబు జన్మదినంను పురస్కరించుకుని యువనేత, తిరుపతి రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి శుభాకాంక్షలు చెప్పారు. ఆదివారం మోహన్‌బాబు యూనివర్సిటీలో జరిగిన జన్మదిన వేడుకలకు హాజరైన మోహిత్‌రెడ్డి మోహన్ బాబుకు పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయం నుంచి వచ్చిన తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం ఇటీవల వివాహం చేసుకున్న మంచు మనోజ్, మౌనిక దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి: సిపిఎం



మొలక దశలో వేరుశనగ

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగండ్లతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రాథమిక అంచనా మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో 200 ఎకరాల్లో పంటలు దెబ్బ తిన్నాయి. ఇప్పటికే రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా కౌలు రైతులు అప్పులతో సతమతమవుతున్నారు. ఈ సమయంలో వడగండ్లతో కూడిన వర్షాలు వారిని మరింత కుంగదీస్తున్నాయి. వీరికి తక్షణ ఆర్థికసాయంతోపాటు పంట నష్టపరిహారాన్ని సత్వరమే అందించాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. జిల్లాలోని తూర్పు మండలాల్లో శనివారం కురిసిన వర్షానికి పలు ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయి. కళ్ళాల మీద పంట నీటమునిగిపోవడంతో రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఈ దఫా ధర పెరుగుతోందని ఆశపడ్డ రైతులకు ఆవేదనే మిగిలింది. పిడుగుపాటుకు అమ్మచెరువు గ్రామంలో మూడు ఆవులు చనిపోయాయి. అకాలవర్షంతో శ్రీకాళహస్తి మండలంలోని, గ్రామాల్లో రైతులకు అపార నష్టం వాటిల్లింది. తిమ్మవరం, అమ్మచెరువు, వాంపల్లి, ఎంపేడు, మన్నవరం ప్రాంతాల్లో కోతలకు వచ్చిన, వరిపంట ధ్వంసం కావడంతో ధాన్యమంతా నేలపాలైనట్లు రైతులు వాపోతున్నారు. మామిడి పూత పిందెలు పూర్తిగా రాలిపోవడంతో పాటు చెట్లు కూడా దెబ్బతిన్నాయి. తొట్టెంబేడు మండలం మామిడిగుంటలో రైతులు సాగు చేసిన నిమ్మ తోటలు నేలకొరిగాయి. అకాలవర్షంతో చేతికందిన పంట నేలపాలు అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో వరి రైతులు తమ పంట అమ్ముకొనే సమయంలో వర్షాలతో నష్టాల పాలయ్యారు. ఈ అకాల వర్షాలు, ఈదురు గాలులు వల్ల దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకొనే విషయంలో ప్రభుత్వం ఉదారంగా, మానవతా దక్పథంతో వ్యవహరించాలి. పంట నష్టాల గణాంకాలను పార్టీలు, వర్గాలతో సంబంధం లేకుండా నమోదు చేయాలని సిపిఎం తరపున అధికారులను కోరారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో గత రెండు రోజులుగా కురిసిన అకాలవర్షానికి రైతులకు చేతికి వచ్చిన వరి పంట నీట మునిగిపోయి తీవ్రనష్టం వాటిల్లింది. అంతేకాకుండా వరి పంట రాశులుగా ఆరబోసి ఉండంగా వర్షం వలన మొత్తం వరిధ్యానం నీటిలో తడిసి ముద్దయ్యాయి. ఇదిలా ఉండగా వేరుశనగ మొలకెత్తుతూ ఉన్న సమయంలో పొలంలో నీరునిల్వ ఉండిపోవడంతో మొలక శాతం పూర్తిగా తగ్గిపోవడంతోపాటు భూమిలో వేసి పప్పు కుళ్లిపోయే ప్రమాదం వుంది. మామిడి తోటల్లో పూత, పింది రాలిపోవడంతోపాటు మిరప పంటకు కూడా అపారనష్టం వాట్లింది.

పుత్తూరు: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రూరల్ మండలం కేబిఆర్ పురం దళితవాడలో వర్షపు నీరు నివాస ప్రాంతంలో రోడ్లపై చేరాయి.

కెవిబి పురం: గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు తిరుపతి జిల్లాలోని పలు మండలాల్లో రైతులు పెట్టిన పంటలు చేతికొచ్చే దిశలో నేలపాలై నష్టపోయారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ తెలిపారు. వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అకాల వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిస్తున్న ఏఓ

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని పలు పంచాయతీలలో శనివారం కురిసిన అకాల వర్షానికి పంట పొలాలు నీట మునిగాయి. వీటిని ఆదివారం మండల వ్యవసాయ అధికారి సుధాకర్‌రెడ్డి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఏఓ మాట్లాడుతూ ఏంపేడు, అమ్మచెరువు, పాతగుంట, పోలి, గోవిందరావుపల్లి, భీమవరం, మావిడిగుంట, వేలంపాడు, యార్లపూడి గ్రామాలలో సుమారు 700ఎకరాల వరకు పంటలకు నష్టంకు సంబంధించి సుమారు రెండుకోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పంటనష్టంపై అధికారులకు నివేదికను పంపిస్తామని తెలిపారు.

అన్ని రంగాల్లో వర్సిటీ ముందంజ

- సమిష్టి కృషి, పట్టుదల నాక్ గ్రేడ్ రావడానికి కారణం
- వర్సిటీ కుల సజీవులు ఆచార్య ఎన్. రజిని
- బోధన, పరిశోధనలలో నాణ్యతలు వర్సిటీ ప్రతిష్టకు మూలం

ఇంటర్వ్యూ

ప్రస్తుత కులసజీవులు ఆచార్య ఎన్. రజిని

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇటీవల కాలంలో ఆధునిక బోధనా పద్ధతులను ప్రవేశపెట్టడంలో, నూతన పరిశోధనలు కనుగొనడంలో, ఇంక్యుబేటర్ సెంటర్ ద్వారా విద్యార్థులకు పరిశోధనా రంగంలో అవగాహన, ఆసక్తిని కలిగించడంలో, అవస్థాపన సౌకర్యాలను అందించడంలోనూ ముందుకు దూసుకుపోవడంతో ఈ విశ్వవిద్యాలయాల నిధుల సంఘం ద్వారా నియమించబడిన న్యాక్ కమిటీ గ్రేడ్ ఏ ప్లస్ సాధించడం అందరికీ తెలిసిన విషయమే. వర్సిటీలో బోధనా రంగంలో ప్రమాణాలను పెంచడంలోనూ, అవస్థాపన సౌకర్యాలను పెంచడంలో, వివిధ కోర్సులు, డిప్లమా కోర్సులను ప్రవేశపెట్టడంలో ముఖ్యంగా మాజీ ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున, మాజీ కులసజీవులు ఆచార్య మమత, ప్రస్తుత కులసజీవులు ఆచార్య ఎన్.రజినీల సమన్వయంతో పాటు కషి పట్టుదల అందరి సహకారంతోనే ఇది సాధ్యమైందని వర్సిటీ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగా వర్సిటీ కుల సజీవులు ఆచార్య ఎన్.రజిని ప్రజాశక్తితో మాట్లాడారు.

ప్రజాశక్తి : వర్సిటీ బోధనా రంగంలో తీసుకున్న చర్యలు ఏమిటి ?

రిజిస్ట్రార్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో పూర్వపు ఉపకులపతి కులసచివులు జాతీయ విద్యావిధానం- 2020 అమలు చేయడంలో అధ్యాపకులకు నిరంతరం శిక్షణ కార్యక్రమాల్ని నిర్వహించడం ద్వారా బోధనా రంగంలో సరికొత్త ఒరవడులను తీసుకువచ్చాము.

ప్రజాశక్తి: పరిశోధనా రంగంలో వర్సిటీలో తీసుకున్న చర్యలు ఏమిటి ?

రిజిస్ట్రార్: శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో పరిశోధనా రంగంలో జాతీయస్థాయి సంస్థలతో వారి నిధులు సహకారంతో ఇంకుబేషన్ ఇన్నోవేషన్ సెంటర్లను ఏర్పాటు చేసి పీజీ స్థాయి విద్యార్థులకు పరిశోధన రంగంపై ఆసక్తిని కలిగించడానికి వర్సిటీ ఆచార్యులు నిరంతరం కషి చేశారు.

ప్రజాశక్తి: వర్సిటీ నాక్ ఏప్లస్ గ్రేడ్ సాధిస్తుందని మీరు ముందే ఊహించారా?

రిజిస్ట్రార్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని బోధన, బోధనేతర సిబ్బంది నిరంతర శిక్షణ, అవగాహన కార్యక్రమాలతో రాష్ట్రంలోనే ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆశయంతో మాజీ ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున కషితో వర్సిటీలోని అభివద్ధి కార్యక్రమాల నిరంతర పర్యవేక్షణ న్యాక్ కమిటీతో ఏ ప్లస్ గ్రేడ్ సాధిస్తామని ప్రతిఒక్కరికి పూర్తిస్థాయిలో నమ్మకం కలిగింది.

ప్రజాశక్తి: వర్సిటీలో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కోసం మీరు తీసుకున్న చర్యలు ఏమిటి?

రిజిస్ట్రార్: శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్, సైన్స్, ఆర్ట్స్, నర్సింగ్, వ్యాయామ విద్య విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా డైరెక్టర్లను ఏర్పాటు చేసి, ఆ విభాగాలకి ప్రత్యేకంగా ప్లేస్మెంట్ అధికారులు నియమించి ప్రతి సంవత్సరం కోర్సు పూర్తిచేసిన విద్యార్థినుల కోసం ఆయా రంగాలకు సంబంధించిన పరిశ్రమలను ఇతర సంస్థలను వర్సిటీకి తప్పించి వారికి ఉద్యోగాలు అందించడంలో కషి చేశాం.

ప్రజాశక్తి: బోధనా రంగంలో అధ్యాపకులకు తీసుకున్న శిక్షణ కార్యక్రమాలు ఏమిటి ?

రిజిస్ట్రార్: వర్సిటీలో ఐక్యుఏసీ ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇంటర్నల్ క్వాలిటీ అసెస్మెంట్ ప్రకారంగా అధ్యాపకులకు బోధనా రంగంలో బోధన, శిక్షణ, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాం. ఇది మహిళా వర్సిటీలో సత్ఫలితాలను ఇచ్చింది.

ప్రజాశక్తి: మహిళా వర్సిటీని రాష్ట్రపతి సందర్శించడం పట్ల మీ అభిప్రాయం ?

రిజిస్ట్రార్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం బోధన, పరిశోధనా రంగంలో సాధిస్తున్న ప్రగతిని ప్రతి సంవత్సరం యుజిసి, ఇతర జాతీయస్థాయి సంస్థలకు అందించడం, అలాగే దేశంలో మహిళా విశ్వవిద్యాలయాల పైన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆసక్తి చూపించి ఇక్కడ ఉన్న అవస్థాపన సౌకర్యాలు విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించాలని అనుకోవడం మహిళా వర్సిటీకి ఎంతో శుభపరిణామం. రాష్ట్రపతి మహిళా యూనివర్సిటీ సందర్శించడం పట్ల బోధన అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు, పరిశోధకులు ఎంతో ఆనందం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఏ విశ్వవిద్యాలయానికి ఇటువంటి అవకాశం రాలేదు. ప్రత్యేకంగా తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి రాష్ట్రపతి రావడం వర్సిటీ విద్యార్థినులు చేసుకున్న పూర్వజన్మ సుకతం.

ప్రజాశక్తి: మహిళా వర్సిటీలో ఉత్తమ అధ్యాపకులు ఎంపిక కావడం పట్ల మీ అభిప్రాయం?

రిజిస్ట్రర్: శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉత్తమ అధ్యాపక అవార్డులో ప్రతి ఏటా మా విశ్వవిద్యాలయానికి సంబంధించిన అధ్యాపకులు ఎంపిక కావడం ఎంతో అభినందనీయం. ఇక్కడ పనిచేస్తున్న అధ్యాపకులు, ఆచార్యులు నిరంతరం బోధనా, పరిశోధన రంగాలలో చక్కగా అభివద్ధిని సాధిస్తూ ఎన్నో పరిశోధన అంశాలను వెలికి తీయడం తద్వారా రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపబడుతున్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలోని కాకుండా జాతీయ స్థాయిలో కూడా శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అవస్థాపన రంగాలలోనూ, వివిధ నూతన కోర్సులను ప్రవేశపెట్టడంలోనూ, డిప్లమా, ఉపాధి కల్పించే కోర్సులను ప్రవేశపెట్టడంలోనూ ముందుంటూ జాతీయస్థాయిలో మహిళా యూనివర్సిటీకి మరింత గుర్తింపు తెచ్చేందుకు అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు కృషిచేయాలని ఆకాంక్షిస్తున్నాను.

ఇంతకీ ఓడింది ఎవరబ్బా ...!

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి

మన ఆంధ్రాలో ఎప్పుడూ ఏదో ఒక రచ్చ జరగతానే ఉంటాది.. ఇప్పుడేమో ఎమ్మెల్సీ ఎలచ్చన్ల గొడవ.. మేం గెలిసినామని సెంద్రబాబు పార్టీ ఓళ్లు.. గెలిస్తే ఏం ఒచ్చిందని జగన్ పార్టీ ఓళ్లు ఒకటే రచ్చ రచ్చ జేస్తా వుండారు. ప్రీ ఫైనల్ అనీ.. సెమీ ఫైనల్ అనీ అంటా ఉండారు.. ఎలచ్చన్లకి అందరూ ముందు నుండే పతకాలు వేసిండ్ల.. అధికారం ఉండాదని జగన్ పార్టీ ఓళ్లు.. యతిరేకం ఉండాదని బాబు పార్టీ ఓళ్లు కిందా మీదా పడి క్యాండేట్లను పెట్టి పెచారం జేసినారు.. అందరికీ అన్నీ జేసేసినాము, అకౌంట్లో దుగ్గాళ్లు ఏస్తా ఉండాము.. ఏదేదో పదవులు ఇచ్చేసినాము.. మేనిఫెస్టో అమలు చేసేసినాము.. అందురూ మాకే ఓట్లు ఏస్తారని జెప్పి అయ్యోర్లకి ఐదు వేలు పప్పు బెల్లాలు, డిగ్రీ ఓళ్లకి ఐదొందలు కూలీ పంచేసినారు.. అసమ్మతిగా ఉండే వాళ్ళతో చర్చలు జరిపేసి మనమే గెలస్తా ఉండామని పేపర్ స్టేట్మెంట్ ఇచ్చేసినారు.. బాబు పార్టీ ఓళ్లు పెచారం కూడా సరిగా సెయ్యిలా.. దుగ్గాళ్ళు కర్చు పెట్లా.. ఓట్లు యేసే నాడు ఇంతఇంత సీన్లు కనపడినాయి.. 5 తరగతి, 6 తరగతి సదివినోళ్లు ఓట్లు ఏస్తా ఉండారని ఒకటే రచ్చ.. ఒకరిపైన ఒకరు అరుసుకోని.. కొట్టుకోని గలాటాలు జరిగిండ్ల.. బాలెట్లు సూసినాక అందరికీ కళ్లు బైర్లు కమ్మిండ్ల.. మొదిట్నుంచి సివరి దాక బాబు క్యాండేట్లకి మెజార్టీ వస్తానే ఉండింది.. జగన్‌పార్టీ ఓళ్ళకి మింగుడు పళ్లా.. సైకిల్ ఓళ్ళకి కైపెక్కి పోయింది.. మూడూ మావే..ఆంధ్రా మాదే అనేసినారు.. మూడు బోతే మాకేం నష్టం అని జగన్ బాజాలు ఎదురు మాట్లాడతా ఉండారు.. పెబుత్వం మీద వ్యతిరేకం ఉండాది.. అయ్యోర్లకి అన్యాయం జేసినారు.. డిగ్రీ ఓళ్ళకి ఉజ్జోగాలు ఈలేదు.. ఏం జేసినా మేమే జెయ్యాల.. రాబోయే పెబుత్వం మాదే అంటా ఊదర గొడతా ఉండారు.. 175 తర్వాత వచ్చేవన్నీ మీవే అని ఈళ్లు అనే... ఏందీ రచ్చ.. దుగ్గాళ్ళు ఇచ్చినోళ్లు గెలిసినారా... ఈనోళ్లు గెలిసినారా.. తీసుకున్నోళ్లు గెలిసినారా.. మెజార్టీ వొచ్చినోళ్లు గెలిసినారా.. ఏందబ్బా ఇది పెద్ద కిరికిరిగా ఉండాదే.. కాళహస్తిలో కూడా ఇదే రచ్చ జరగతా ఉండాదే.. ఎవురికన్న తెలిస్తే ఎవురికీ సెప్పొద్దు..దేనికంటే అది కూడా కబ్జా అయిపోతుండ్ల...ఇదీ ఇసయం...

- (శ్రీకాళహస్తి కుర్రోడు)

అంగన్వాడీలు అరెస్టు

ప్రజాశక్తి- పుత్తూరుటౌన్: జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని, అంగన్వాడీ సమస్యల పరిష్కరించాలని కోరుతూ 20వ తేదీన అంగన్వాడీలు చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో జిల్లా నుంచి విజయవాడకు వెళుత్తున్న అంగన్వాడీలు, సిఐటియు, ఏఐటియుసి నాయకులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో అంగన్వాడీలు లలిత, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, మల్లీశ్వరి సిఐటియు, ఏఐటియుసి నాయకులు ఆర్.వెంకటేష్, డి.మహేష్, పురుషోత్తం, రమేష్ ఉన్నారు.

క్రెడాయ్ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షులుగా రాంప్రసాద్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: క్రెడాయ్ సర్వసభ్య సమావేశం ఆదివారం ఆ సంస్థ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. క్రెడాయ్ చైర్మన్ వి.శ్రీనివాసులు అధ్యక్షులు రాంప్రసాద్, కార్యదర్శిగా రాజేష్‌బాబు వైస్‌ప్రెసిడెంట్ ఎం.ప్రభాకర్, ట్రెజరర్ ఎం.నరసింహారెడ్డి, జాయింట్ సెక్రెటరీగా పి.శ్రీనాథ్ ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా వెంకయ్య వ్యవహరించారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ క్రెడాయిని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. క్రెడాయ్ తిరుపతిలో అనేక కార్యక్రమాలు చేసిందని గుర్తుచేశారు. మరిన్ని కార్యక్రమాలు చేయడానికి తమవంతు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నూతనంగా ఎన్నికైన వారిని పలువురు అభినందనలు తెలిపారు.

కామ్రేడ్ మల్లు స్వరాజ్యంకు ఘన నివాళి

తిరుపతిలో..

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం యశోదనగర్‌లోని సిపిఎం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం రజాకర్లకు వ్యతిరేకంగా, బానిస వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన గొప్పపోరాటంలో మల్లు స్వరాజ్యం పాత్ర అమోఘమని అన్నారు. భూస్వామి కుటుంబంలో పుట్టిన 14 ఏళ్ల వయసులోనే అన్న భీమిరెడ్డితో కలిసి భూమికోసం భుక్తి కోసం అడవికి వెళ్ళిన వీర వనిత అని గుర్తు చేసుకున్నారు. గుర్రపు స్వారీ నేర్చుకోవడమే కాకుండా ఆయుధాలను చేతబట్టి భూస్వాములను రజాకర్లను ఎదిరించిందన్నారు. పార్టీ అభివద్ధికి ఆమె చేసిన కషి, త్యాగము మరువలేనిదని అన్నారు. ఆమె ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఆమెకు ఘనమైన నివాళులర్పించినట్లని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.జయచంద్ర, పి.సాయిలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎం.జయంతి, సిఐటియు నగర అధ్యక్షులు పి.మునిరాజా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండి.శ్రీనివాసులు, సిపిఐ నాయకులు ఎన్‌డి.రవి పాల్గొన్నారు.

గూడూరు : గూడూరులోని డాక్టర్ ఎస్‌విఎస్ ప్రసాద్ భవనంలో ఆదివారం తెలంగాణా సాయుధపోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధతిని గూడూరు సిపిఎం సెంటర్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో టి.వెంకటరామిరెడ్డి, కె.రాజ, బివి.రమణయ్య, బి.పెంచలప్రసాద్, బి.గోపినాథ్, జి.శివయ్య, పిపిఎస్.సురేష్, పి.మణి, వెంకట్రావు పాల్గొన్నారు.



గూడూరులో..

ఆర్టీసీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి- తిరుపతిసిటీ

ఏపీఎస్ ఆర్టీసీ రక్షణ కోసం ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. యశోదానగర్‌లోని ఎంబి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆ సంఘం నాయకులు మాట్లాడారు. ఆర్టీసీకి కొత్త బస్సులను కొనుగోలు చేయాలని, దశలవారీగా అద్దెబస్సులను రద్దు చేయాలన్నారు. విద్యుత్ బస్సులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ నేరుగా ఆర్టీసీలకి ఇవ్వాలని విద్యుత్ బస్సులు నిర్వహణ బాధ్యత ఆర్టీసీ చూడాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలన్నిటిని తక్షణమే చెల్లించాలని, ఉద్యోగులు ఎదుర్కొంటున్న విలీన సమస్యలు అన్నింటినీ పరిష్కరించాలన్నారు. అద్దెబస్సు ఔట్సోర్సింగ్ డ్రైవర్లకు స్వస్తిపలికి రెగ్యులర్‌గా నాయామకాలు చేపట్టాలన్నారు. ప్రజల ప్రయోగాలు దశ్యరోడ్డు ఉన్న ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కలిగించాలన్నారు. ప్రజారవాణా బస్సులకు ప్రత్యేక రహదారులను ఏర్పాటు చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ బస్‌స్టేషన్ పేరుతో ప్రైవేటీకరణ నిలిపివేయాలని కోరారు. ఆర్టీసీ చట్టం అనుసరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 1.2 నిష్పత్తిలో బడ్జెట్ నిధులు సమకూర్చుకోవాలని ఆర్టీసీ వినియోగించే డీజిల్‌పై పన్నులు మినహించాలని అన్నారు. అందరికీ కనీసవేతనం నెలకు రూ.20వేలు, కనీస పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కార్మికుల, రెగ్యులరైజేషన్, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరణ చేయాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల ఓటీలను తక్షణమే చెల్లించి ఇన్సెంటివ్‌లను పెంచాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సర్వీసు ప్రైవేటీకరణ, వాటిని లీజులకు ఇచ్చే పద్ధతిలు రద్దు చేయాలన్నారు. ఈసమావేశంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్య, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, ఐఎన్టియుసి నాయకులు రత్నకుమార్, నరసింహ ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు ఎన్‌డి.రవి, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్, కార్యదర్శి శివకుమార్, జిల్లా ఆఫీస్ బ్యానర్లు, వివిధ డిపోల నాయకులు పాల్గొన్నారు.

ఫుడ్‌బాల్ లీగ్ ప్రారంభం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్, తిరుపతి జిల్లా స్పోర్ట్స్ అథారిటి, తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ సహకారంతో తిరుపతి జిల్లా ఫుట్‌బాల్ లీగ్ నాకౌట్ టోర్నమెంట్‌ని నిర్వహించారు. ఈటోర్నమెంట్‌ని స్పోర్ట్స్ అథారిటీ చీఫ్‌కోచ్ సయ్యద్ సాహెబ్ ప్రారంభించారు. బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథులుగా తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ విచ్చేసారు. ఈసందర్భంగా వై.ప్రవీణ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో అవసరమని తెలిపారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులని అడాప్ట్ చేసుకొని వారికి కావల్సిన సౌకర్యాలు అన్నింటినీ కల్పించి, క్రీడల్లో రాణించేందుకు ఒలంపిక్ అసోసియేషన్ ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్రంలో ఒక్క డైనమాస్ ఫుట్ బాల్ క్లబ్బు మాత్రమే మాజీ క్రీడాకారులందరూ కలిసి ఫుట్బాల్ క్రీడని ముందుకు తీసుకువెళ్తున్నారని అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు బి.సుధాకర్, ఎంఆర్.రాజు, పి.చంద్రశేఖర్, బి.శ్రీనివాసులు, కోచ్‌వినోద్, తిమ్మప్ప, జగదీష్, శాలిని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

22న శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం

21న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 22వ తేదీన శ్రీశోభకత్ నామ సంవత్సర ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా జరుగనుంది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ముందుగా ఉదయం 3 గంటలకు సుప్రభాతం, నిర్వహించి అనంతరం శుద్ధి నిర్వహిస్తారు. ఉదయం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి మరియు విష్వక్సేనుల వారికి విశేష సమర్పణ చేస్తారు. ఉదయం 7 నుంచి 9 గంటల నడుమ విమాన ప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత శ్రీవారి మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపచేస్తారు. అనంతరం పంచాగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలి వద్ద ఆగమ పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 22వ తేదీన శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జితసేవలైన కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవాన్ని టిటిడి రద్దు చేసింది.

21, 22వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 21న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మార్చి 22న ఉగాది ఆస్థానం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మార్చి 21, 22వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలను టిటిడి రద్దు చేసింది. ఈకారణంగా మార్చి 20, 21వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలకు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.

ప్రజల్లో మార్పు మొదలైంది..!

రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి. ప్రజల్లో మార్పు మొదలైందని రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చిన తీర్పు దీనికి నిదర్శనం. వైసిపి పాలనలో నిరుద్యోగం పెరిగిందని, పాలన అస్తవ్యస్తమయిందని పట్టపద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారపార్టీ ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా దొంగ ఓట్లను సష్టించిన విజ్ఞతతో వ్యవహరించారని అనానరు. ఇక ప్రజలు జగన్‌కు బైబై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కనేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికులాగా తెలుగుదేశం పార్టీలో ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. 2024 ఎన్నికల్లోను రిపీట్ అవుతుందని, చంద్రబాబు సీఎం కావడానికి ఎవరు అడ్డుకోలేరన్నారు.

తెలుగు బాల బహుమతి ప్రదానోత్సవం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తెలుగు భాషా ఉద్యమ సమితి ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా బడిపిల్లలకు తెలుగు బాల బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక సెనెక్ట్ హాల్లో ఆదివారం జరిగిన కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్యాంశాలతో పాటు తరగతి గదిలో మానవవిలువలు సజనాత్మకత సిలా నిర్మాణ పట్ల విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించాలన్నారు. దీని ద్వారా విజ్ఞాన సమాజం ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. దేశానికి ఉజ్వల భవిష్యత్తు విద్యార్థులు అని ఆశాభావం వ్యక్తం చేశారు. టీటీడీ విద్యాశాఖ అధికారి ఎం.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్య ఉపాధి అవకాశాలే పరమావధి కాదని విద్యార్థులు సామాజిక స్పహతోనే ఉత్తమపౌరలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏఎస్.కిరీటి మాట్లాడుతూ విద్యార్థుల్లో మాతభాష పట్ల అభిరుచి కల్పించడంతోపాటు పోటీతత్వం ఆశావాదకృథం ఆల్బమ్ దానికి తెలుగు భాషా అభివద్ధి సమితి చేస్తున్న కషిని కొనియాడారు. అనంతరం పలు విభాగాలలో విద్యార్థులు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో గంగవరపు శ్రీదేవి, తామటం, రామచంద్రారెడ్డి, దామోదరం, కష్ణవేణి, టి.రామచంద్రరెడ్డి, చంద్రరెడ్డి, వాకా ప్రసాద్, నరసింహులు, నాగన్న, సోము రవికుమార్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల జిల్లా కమిటీ అధ్యక్షుడిగా చాంద్‌బాషా

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం బలోపేతంలో భాగంగా సంఘ వ్యవస్థాపకులు పి శామ్యూల్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ నూతన కుమార్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జి జోసెఫ్ కిషోర్ ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతి జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. పుత్తూరు మూడో వార్డు అడ్మిన్ సెక్రటరీగా పనిచేస్తున్న చాంద్ బాషాను తిరుపతి జిల్లా కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా గిరిబాబును నియమించారు. అనంతరం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రాజాకుమార్, జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా, కార్యదర్శి గిరిబాబులను ఘనంగా సత్కరించారు. సచివాలయం ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వానికి నివేదించి సత్వరం సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు.

ఘనంగా బొల్లినేని జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్, జేకే స్టీల్స్ అధినేత బొల్లినేని జగన్నాథంనాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం ఆయన స్వగృహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు, అనుచరులు, గ్రామస్థులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా తానున్నానంటూ ముందుకొచ్చి ఆదుకునే వ్యక్తి జగన్నాథం నాయుడని కొనియాడారు. అలాగే రాబోయే శాసనసభ ఎన్నికల్లో జగన్నాథం నాయుడు ఎన్నికల బరిలో ఉంటారని. ప్రతి ఒక్కరూ ఆయన్ను శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యుడిగా ఎన్నుకోవాలని కోరారు.

నాసిరకం రోడ్లతో కష్టాలు..!

ప్రజాశక్తి-బాలాయపల్లి: వెంకటగిరి-గూడూరు రోడ్డు మార్గంలోని వెంగమాంబ గ్రామ సమీపం వద్ద సీసీ రోడ్ల పనులు నాసిరకంగా చేయడంతో శనివారం రాత్రి లారీ ఇరుక్కుపోయి సుమారు మూడు గంటల పాటు రాకపోకలు స్పందించాయి. దీంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. నడిరోడ్డుపై లారీ ఇరుక్కుపోవడంతో ఎటూ వెళ్లలేక ప్రయాణీకులు వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకునేందుకు ఇబ్బందులు పడ్డారు. పోలీసులు చేరుకుని ట్రాఫిక్‌ను సరిచేశారు.

మల్లమ్మకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విద్యాలయంలోని తెలుగు అధ్యయన శాఖ పరిశోధక విద్యార్థి మైతాపు మల్లమ్మకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఎం.దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు అధ్యయన శాఖ సీనియర్ విశ్రాంత ఆచార్యులు పేట శ్రీనివాసులు రెడ్డి మార్గదర్శకత్వంలో " జూపాక సుభద్ర రచనలు : పరిశీలన " అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వెల్లడించారు. మల్లమ్మ పలు జాతీయ అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్ లలో అనేక పరిశోధన వ్యాసాలను ప్రచురించినట్లు తెలిపారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించినట్లు వివరించారు. మైతాపు మల్లమ్మకు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్సీ మురళిని కలిసిన రజక నాయకులు

ప్రజాశక్తి-కోట: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీ మేరిగ.మురళీధర్ మొదటిసారిగా గూడూరుకు వస్తున్న సందర్భంగా గూడూరులోని సి.ఆర్.రెడ్డి కల్యాణ మండపంలో ఆత్మీయ అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌ను రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనుపూరు జగదీష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌ను కలిసిన కోటేశ్వరబాబు

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి: రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్‌ను ఆదివారం తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఏపీ డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శ్రీకాళహస్తీశ్వరస్వామి శేష వస్త్రంతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా విక్టర్ ప్రసాద్ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దళితుల సమస్యలను గురించి కోటేశ్వరబాబుతో చర్చించారు. దళితులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందుతోందో అడిగి తెలుసుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దళితులందరినీ ఏకతాటి పైకి తీసుకు రావడానికి కృషి చేయాలని కోరారు. ఇందుకోసం రాజకీయ పార్టీలకు అతీతంగా త్వరలో దళితులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఇందుకు కోటేశ్వరబాబు అంగీకరించారు. దళితులందరినీ ఏకతాటిపైకి తీసుకు రావడానికి తనవంత కృషి చేస్తానని తెలిపారు.

టీడీపీ విజయోత్సవ సంబరాలు

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయోత్సవ ర్యాలీ నాలుగు కాళ్ల మండపం నుంచి బండ్ల వీధి వైపుగా, గ్రూప్ థియేటర్స్ మరియు గాంధీ విగ్రహం సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఎమ్మెల్సీగా గెలుపొందిన కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత రెండవ ప్రాధన్యత ఓటు వేసి విజయాన్ని అందించిన మేధావులైన విద్యావంతులకు పట్టభద్రులకు గెలుపుకు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కు హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. పట్టభద్రులు అందించిన విజయంతో కార్యకర్తలు నాయకులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలో తీసుకొచ్చి నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసే వరకు తమ ఉత్సాహాన్ని, పోరాటాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. తిరుపతి టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో మూడు స్థానాలకు మూడు స్థానాలు తెలుగుదేశం పార్టీని పట్టభద్రులు గెలిపించారు. జగన్మోహన్ రెడ్డి అబద్ధాల జాబ్ క్యాలెండర్ చూసి విసిగిపోయిన పట్టభద్రులు వైసీపీకి ఓటు ద్వారా ఓడించి బుద్ధి చెప్పారు. జగన్ రెడ్డి అరాచకాలు ప్రజలు గమనిస్తూ ఉన్నారని.. 2024లో వైసీపీని పార్టీని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని.. దానికి ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలే సాక్ష్యమన్నారు. తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ సుగుణమ్మ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో వైసీపీ నాయకులకు తగిన బుద్ధి చెబుతామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జులు బొజ్జల సుధీర్‌రెడ్డి, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి సుబ్రహ్మణ్యం, గూడూర్ ఇన్‌ఛార్జి పాశం సునీల్ , వెంకటగిరి ఇన్‌ఛార్జి రామకష్ణ, సత్యవేడు ఇన్‌ఛార్జి హెలెన్ , మాజీ మంత్రి పర్సారత్నం, మాజీ శాసనసభ్యులు హేమలత, కందుకూరు ఇన్‌ఛార్జి నాగేశ్వరరావు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, అనుబంధ కమిటీ నాయకులు, కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుచానూరు: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు తూర్పు రాయలసీమ నుంచి కంచర్ల శ్రీకాంత్, పశ్చిమ రాయలసీమ నుంచి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, ఉత్తరాంధ్ర నుంచి వేపాడు చిరంజీవి రావు అఖండ మెజారిటీతో గెలిచిన సందర్భంగా చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పులివర్తి నాని పిలుపుమేరకు తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. తిరుపతి రూరల్ టిడిపి మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం శ్రమ ఫలితంగానే ఈ విజయం వరించిందన్నారు. ఏపీలో త్వరలో టీడీపీ జెండా ఎగురనుందని.. రాబోవు ఎన్నికల్లో ప్రజలు టీడీపీని గెలిపించి వైసీపీకి బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మధు నాయుడు, శ్రీధర్ నాయుడు, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు వి కిషోర్ రెడ్డి, బిరుదుల భాస్కర్ రెడ్డి, వి హరీరామ్ రెడ్డి, పి మునిరత్నం రెడ్డి, సురేంద్ర నాయుడు, వాసు, సూర్య, భాస్కర్ రెడ్డి, కత్తి సుధా, మధు శేఖర్, మహేశ్వరి, ఏ.వాణి, ముంతాజ్, ధనలక్ష్మి, లక్ష్మి, వెంకటసుబ్బమ్మ. ప్రవళిక, ఖలీమ్, సల్మాన్ రాజ్, డిస్కో శివ,ముండ్లపూడి తెలుగు యువత అధ్యక్షులు నాగూర్ రెడ్డి అరుణాచలం, సుబ్బు యాదవ్, సుబ్బయ్య టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని వక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అటవీ దినోత్సవం మార్చి 21 పురస్కరించుకొని విద్యార్థులకు " పర్యావరణ సుస్థిరత కొరకు అడవుల యొక్క పాత్ర " అనే అంశంపై వ్యాసరచన పోటీలను విద్యార్థులకు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్ష శాస్త్ర విభాగాధిపతి ఆచార్య సావిత్రమ్మ మాట్లాడుతూ అంతర్జాతీయ అటవీ దినోత్సవం ఎస్వీయూలో మార్చి 21వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మార్చి 21, 2023 అంతర్జాతీయ అటవీ దినోత్సవం భాగంగా ఎస్వీయు వృక్ష శాస్త్ర విభాగంలో విద్యార్థులకు "పర్యావరణ సుస్థిరత కోసం అడవుల పాత్ర" పైన వ్యాసరచన పోటీ, మొక్కల చిత్రాల పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్వియు, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

సామాజిక చైతన్యం పెంపునకు కృషి

ప్రముఖ రచయిత భూమన్

ప్రజాశక్తి-పలమనేరు: సమాజంలో చైతన్యం తీసుకురావడానికి విద్యావంతులు కృషి చేయా ల్సిన అవసరం ఉందని ప్రముఖ రచయిత భూమన్ తెలిపారు. ఆదివారం తెలుగు సాహి త్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళా మందిరంలో జరిగిన ఉగాది సంబరాల కార్య క్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజం పురోగమించడానికి బదులు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమ న్నారు. విద్యావంతులు సాహిత్యాన్ని బాగా చదివి సామాజిక మార్పుకు కృషి చేయా లన్నారు. శ్రీకష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య కుసుమకుమారి మాట్లాడుతూ చిన్న పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయ మన్నారు. ఈ విషయంలో తులసీనాదం నాయుడు, పుష్ప దంపతులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవ చేస్తున్న 25 మందిని ఉగాది పురస్కారాలతో సత్కరించారు. పద్యాల పోటీలలో గెలుపొందిన 20 మంది విద్యార్థులకు జ్ఞాపకాలు, ప్రశంసా పత్రాలు, పుస్త కాలను బహుమతిగా అందించారు. వీరితో పాటు ఎంఎస్ మణి స్మారక పురస్కారాన్ని కుమార్ స్వామి రెడ్డికి, గీతాంజలి స్మారక పురస్కారాన్ని డాక్టర్ మౌనిక, ఖాదర్ ఖాన్ స్మారక పురస్కారాన్ని తులసి నాదం నాయుడుకు, జొన్నవిత్తుల రామకష్ణ స్మారక పురస్కారాన్ని అత్తలూరి విజయలక్ష్మి కి, సజన సాహితీ పురస్కారాన్ని డాక్టర్ కవిత శ్రీ కి, కోటిరెడ్డి స్మారక పురస్కారాన్ని రామిరెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ ఆచారి, శివశంకర్, విమల, షంషేర్ ఖాన్, మాధవరెడ్డి, పలమనేరు బాలాజీ, గురుమూర్తి, జొన్నవిత్తుల శ్రీరామ చంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-పలమనేరు: సమాజంలోని ప్రజలంద రూ మానవ హక్కులపై అవగాహన కలిగి ఉం డాలని పలమనేర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ రంజిత్ షా పేర్కొన్నారు. అందులో భాగంగా గంగవరం మండలం రొంటకుంట్ల గ్రామంలో జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మానవ హక్కులపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతం త్ర్యం వచ్చి సుమారు 75 సంవత్సరాలు గడుస్తున్న ప్పటికీ మానవ హక్కులు ఉల్లంఘనకు గురవుతున్నాయని వివరిం చారు. జిల్లా సహాయ కార్యదర్శి వేలాయుధం మాట్లా డుతూ నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రజలకు నామమాత్రంగా ఉపయోగప డటం వల్ల ప్రజా సమస్యలు పరిష్కారం కాక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు డివి మునిరత్నం మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం దేశంలోని ప్రజలు కుల, మతాలకు అతీతంగా పోరాడి బ్రిటీష్ వారిని తరిమి కొట్టి రాజ్యాంగంతో మానవ హక్కులను నిర్మించుకుం టే వాటిని నేటి పాలకులకు అనుకూలంగా మలుచుకొని ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నారని విమర్శించారు. నాటి ప్రజలు స్వాతంత్ర్యం కోసం పోరాడితే నేటి ప్రజలు హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం వచ్చిందని ఘాటుగా ప్రశ్నిం చారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు, మహిళలపై దాడులు జరుగుతుంటే ప్రజల కోసం ప్రజల చేత ఎన్నుకోబ డిన ప్రజా ప్రతినిధులు చట్టసభల్లో మాట్లాడలేకపోవడం చూస్తుంటే సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రొంటకుంట్ల గ్రామంలో దళితులపై అగ్రకుల పెత్తందారులు వివక్షకు గురిచేస్తున్నారని ఈ విషయంపై ప్రజాసంఘాలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని గుర్తు చేశారు. అదేవిధంగా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలో జేపీ ఫౌండేషన్ చేస్తున్న అన్న దానాన్ని అక్కడి పెత్తందారులు అడ్డుకోవడం సబబు కాద న్నారు. అగ్రకులాల వారే అన్నదానం చేయాలని ఏ రాజ్యాం గంలో ఉందని నిలదీశారు. అహంకారులు అన్నదాన కార్య క్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం మానుకోవాలని లేనిపక్షంలో సరైన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. అనంతరం 11 మందితో గ్రామ కమిటీని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, రాజమణి, భూదేవి, హేమలత, బాలరాజు, సరస్వతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణునికి కల్యాణోత్సవ పూజలు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని వేపంజేరి గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామికి కల్యాణోత్సవ పూజలను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివారం ఉత్సవ మూర్తులైన శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీ మన్నారాయణులకు పట్టువస్త్రాలు, పూలహారాలతో అలంకరణలు చేశారు. ఈపూజలకు తమిళనాడు రాష్ట్రం అంబత్తూరు క్రిష్ణాపురంకు చెందిన మీనాక్షి, శ్రీనివాసన్ దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులకు ఆలయంలో అన్నదానం చేశారు. అనంతరం వారికి ఉభయదారులకు పట్టువస్త్రాలతో సన్మానం చేసి, స్వామి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల య మేనేజర్ నల్లా వెంకటేష్‌లురెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు పనిభారం

ప్రజాశక్తి-వాకాడు: చిట్టమూరు మండలం మెట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం ఆశా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. తిరుపతి జిల్లా సీఐటీయూ ఆఫీస్ బేరర్స్ లక్ష్మీ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పని భారం పెరిగిందని.. వారికి సెలవులు మంజూరు చేయాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. 21న తిరుపతిలోని డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ ముకుంద, నాయకులు చంద్రకళ, తిరుపతి జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లక్ష్మి, కార్యదర్శి కృష్ణమ్మ, సిఐటియు నాయకులు రమణయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సభకు తరలిన నాయకులు

ప్రజాశక్తి -కోట : ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన మేరిగ.మురళి మొదటిసారిగా గూడూరుకు రావడంతో ఆయనకు అభినందనలు తెలపడానికి కోట మండలంలోని పలు పంచాయతీల నుంచి వైసీపీ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని రాఘవపురం పంచాయతీకి చెందిన శ్రీరామ్, గురుస్వామి, చిట్టేడు సొసైటీ ఛైర్మన్ ప్రసాద్ ఆధ్వర్యంలో గూడూరు కు తరలివెళ్లి ఎమ్మెల్సీ మేరిగ.మురళి ని మర్యాదపూర్వకంగా కలిశారు. చెందోడు పంచాయతీకి చెందిన దేవారెడ్డి, నాగూర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు బిడ్డకు గేట్ ఆలిండియా ర్యాంక్

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: బద్దలవారిపల్లెకు చెందిన అమరనాథ్‌రెడ్డి, రాజేశ్వరి దంపతుల రెండో కుమారుడు బద్దల సాయికుమార్ రెడ్డి ఫిబ్రవరి ఐదున జరిగిన ఆలిండియా గేట్ ఎగ్జామ్‌లో సీఎస్సీలో ఆలిండియా 107వ ర్యాంక్ సాధించాడు. సాయికుమార్‌రెడ్డిని ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.

అక్రమ అరెస్టులు దారుణం

ప్రజాశక్తి - వరదయ్యపాలెం: అక్రమ అరెస్టులు దారుమని సిఐటియు మండల కార్యదర్శి బాషా అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 1ను రద్దు చేయాలని కోరుతూ వామ పక్ష పార్టీ నాయకులు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మార్చి 20న తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా బస్టాండ్ ఆవరణలో పోలీసులు నోటీసులు ఇచ్చారు.

ఎర్రచందనం స్వాధీనం

ప్రజాశక్తి-యాదమరి: మ్యాక్సీ ట్రాక్ ప్లస్ వాహనంతో సహా ఎర్రచందనంను అటవీ శాఖ ఫ్లెయింగ్ స్క్వాడ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం డీఎఫ్ఓ కిరణ్ ఆదేశాల మేరకు సమాచారదళ నిఘా విభాగం అత్యంత విశ్వనీయ సమాచారం మేరకు అటవీశాఖ సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు. మండలంలోని వరిగపల్లి ఫ్లై ఓవర్ బెంగళూరు- తిరుపతి బైపాస్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఉదయం 5 గంటల ప్రాంతంలో వాహనంపై అనుమానం రావడంతో సిబ్బంది ఆపారు. సదురువాహన డ్రైవరు వాహ నాన్ని వదిలి పారిపోయాడు. అందులో మరో వ్యక్తి వాహనం నుండి తప్పించుకున్నాడు. వాహనాన్ని పరిశీలించగా 9 ఎర్రచందన దుంగలను పీలే రు ఫ్లెయింగ్ స్క్వాడ్ వారు కార్యాలయానికి తరలించారు. ఈ ఎర్రచందనం దుంగలు 269 కేజీలు ఉన్నట్లు, వాహనంతో సహా రూ.11 లక్షల విలువ ఉంటుందని అధికారులు గుర్తిం చారు. ఈ దాడుల్లో ఎన్ వెంకటరమణ, ఫారెస్ట్ సిబ్బంది ప్రతాప్, కుప్పయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PLR JUNIOR CIVIL JUDGE, GUDUR
I.A.No. 229 / 2020, O.S.No. 247 / 2019
Vaddipalli AnKaiah ......Petitioner/Plaintiff
Vs
1. Konduru Mahedra Raju (Died)
2. Konduru Narayana Raju
......Respondents/Defendants
3.Konduru Jyothi
4.Konduru Suseelamma
......Respondents/Proposed defendants
Notice to respondents
2. Konduru Narayana Raju, Son of Pullam Raju Yeguva Rajupalem Village, Ozili Mandal, Tirupathi Dt.
3.Konduru Jyothi, Wife of late Mahendra Raju Yeguva Rajupalem Village, Ozili Mandal, Tirupathi Dt.
4.Konduru Suseelamma, Wife of Pullamraju Yeguva Rajupalem Village, Ozili Mandal, Tirupathi Dt.
Wheras the petitioner filed the petition before the court for impleading the respondents No 3 and 4 who are the legal heirs of deceased respondent No 1as defendants No 3 and 4 in the suit for proper adjudication of the suit.As such you are hereby summoned to apperar before this cout on 28-3-2023 at 10.30 a.m either personally or through pleader and give answer any on behalf of you.are failed to attend before this Hon,ble court on the date specified above and the matter will be determined in your absence.
P. Bhagyalakshmi, B.A, L.L.B
Advocate for the Petitioner/Plaintiff
Cell No : 7093114307

పిడుగుపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని వెదురుపట్టు గ్రామానికి చెందిన నాగముంతల రమణయ్య (49) ఆదివారం పిడుగుపాటుకు గురై మృతిచెందాడు. రమణయ్య పశు వులను ఇంటికి తీసుకెళ్తుండగా పిడుగు పడి రమణయ్య అక్కడికక్కడే మతి చెందాడు. తహశీల్దారు గోపిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని ప్రభుత్వం నుంచి సాయం అందించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు.

'పట్టభద్రుడు' అంగట్లో సరుకు కాదు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగడానికి పట్టభద్రుడు అంగట్లో సరుకు కాదని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు అన్నారు. విద్యావంతుల, వివిధ రంగాలలో నిష్ణాతులైన విశిష్ట వ్యక్తుల చేత దిగువ సభలో కొరవడిన చర్చను మరింత మెరుగ్గా కూలంకషంగా చర్చించడానికి ఉపయోగపడుతూ వచ్చిన ఎగువ సభను (శాసనమండలి) అరాచక శక్తులతో, అక్రమార్కులతో నింపేందుకు ప్రయత్నించిన జగన్మోహన్ రెడ్డి, అతని బంద శాసనసభ్యులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో దిమ్మ తిరిగేలా దెబ్బ కొట్టిన పట్టభద్రులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజాస్వామ్య వాదులంతా వేల వేల వందనాలు సమర్పిస్తున్నారని ఉమేష్ పేర్కొన్నారు. సరస్వతీ దేవి మనస్సు క్షోభించేలా కనీసం అక్షరజ్ఞానం లేని వారికి పట్టభద్రులకు సమానంగా ఓటు హక్కు కల్పించి భారతీయ సమాజంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి తలవంపులు తేవడంలో పాత్రధారులైన ప్రతి ఒక్క అధికారిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఉమేష్ డిమాండ్ చేశారు.

కల్లిపూడిలో వైద్యసేవలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం తాటిపర్తి పంచాయతీ కల్లిపూడి గ్రామంలో శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజీఎం హాస్పిటల్స్ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. సుమారు150 మంది గ్రామస్థులు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఎంజీఎం వైద్యులు వారికి ఆరోగ్య సలహాలు, సూచనలు అందించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల వద్దకే కార్పొరేట్ వైద్యం అందేలా ఎంజీఎం హాస్పిటల్, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ చేస్తున్న ప్రయత్నం కొనియాడదగిందని గ్రామ పెద్దలు అన్నారు. ఎంజీఎం వైద్యులు వివేక్ చైతన్య, దిలీప్, పవన్, అభిషేక్, సిబ్బంది చరణ్, మధు పాల్గొన్నారు.

డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త

ప్రజాశక్తి-కోట: కోట ముస్లిం వీధిలోని మురుగునీటి కాలువలు అధ్వానంగా ఉన్నాయి. చెత్తాచెదారంతో నిండి మురుగునీరు కదలకుండా నిల్వ చేరుతోంది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ కాలువలో చెత్తాచెదారం, మురుగు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జికోర్టులో
గూడూరు వారి కోర్టులో
A.S .NO.15/2017
గండవరం ప్రభాకర్ రెడ్డి
మరియు ఇతరులు ....అప్పిలెంట్స్
Vs
దువ్వూరు రవి కుమార్
మరియు ఒకరు ....రెస్పాండెంట్స్
To
R2- గండవరం చంద్రశేఖర్ రెడ్డి
S/o (Late) వెంకటక్రిష్ణారెడ్డి
పైన తెలిసిన అప్పిలెంట్ పై అప్పీలులో మిమ్ములను 2 వ రెస్పాండెంట్ గా చూపించి అప్పీలు దాఖలు చేసియున్నారు. మీ నోటీసు నిమిత్తం తేది. 23-03-2023 న వాయిదా వేసి ఉన్నది. కావున మీరుగాని మీ తరుపున న్యాయవాది గాని ఆక్షేపణలు ఉన్నయెడల పై తేదిన ఉదయం.10.30ని॥.లకు పై కోర్టు నందు హాజరై అక్షేపణలు తెలుపుకోవలసినది లేనిచో మీ పరోక్షమున తీర్మానము చేయుదురని తెలుపుచున్నాము.
ఇట్లు
P.V. Sai Kumar Reddy,
Advocate, Guduru-524101,
Tirupati District,
Cell No : 9912603044

మహారాజ శ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S. NO. 168 OF 2020
1.Andhra Pragathi Grameena Bank, Gudur Branch (Rep. by its Branch Manager). -వాది
Vs
1.Shaik Mahaboob Basha & 2 Others
-ప్రతివాదులు
To
Shaik Mahaboob Basha (D.1)
S/o Silar Saheb, Retd. employee R/o Kurnool Road, Ongole Town, Prakasam Dist.
Kanaparthi Mohan Rao (D.2)
S/o Veeraraghavulu @ Veeraraghavaiah Work Inspector, Divisional Executive Engineer's Office R & B Dept. Taluk Office Compound Nellore. SPS Nellore Dist.
దావానోటీసు
పై నెంబరు దావాలో పరిహారం లోటు రికవరీ నిమిత్తం వాది మీమీద దావ దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తే.01-05-2023దికి వాయిదా వేసి వున్నారు. కావున వాయిదా రోజు ఉదయము 10.30గంటలకు మీరు స్వతహాగాగాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారాగానిపై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్నా యడల తెలుపుకోవచ్చును. లేనియెడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.
ఇట్లు,
చిల్లకూరు రఘునాథరెడ్డి
వాది తరపు న్యాయవాది